మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 29 అక్టోబరు, 2026 | పేజీలు :08

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



సంక్షోభంలోకి... సంక్షేమ హాస్టల్స్

మాజీ మంత్రి హరీష్‌రావు



ప్రజాపక్షం/ సిద్దిపేట : బిఆర్ఎస్ ప్రభుత్వంలో క్షేమంగా ఉన్న సం క్షేమ హాస్టల్‌లు నేడు సంక్షోభంలో నెట్టివేయబడ్డాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు అన్నారు. బుధవారం రాత్రి సిద్దిపేట ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో హాస్టల్స్ అడ్వైజరి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు సమైక్య రాష్ట్రంలో సం క్షేమ హాస్టల్ దుస్థితి ఎలా ఉందోఅదే పరి స్థితి పునరావృతం అవుతుందనిఅ న్నారు. అర్ధ సంవత్సరం పూర్త యిన విద్యార్థులకు యూనిఫామ్ అం దని పరిస్థితి ఉందని, 6నె లలు గడుస్తున్న 4 జతలకు 1 జత మా త్రమే యూనిఫామ్ ఇవ్వడం పట్ల సీరియస్ అయ్యారు. వెంటనే మిగతా మూడు జతల బట్టలు అందించాలన్నారు. 10వ తరగతి విద్యా ర్థులకు ప్రత్యేక ట్యూటర్స్ ఉంటారని వారికి 15 నెలల నుండి జీతాల్లేవన్నారు. 6నెలలు అవుతున్న నిత్యవసర సరుకులు సరఫరా లేదని, .నేటి వరకు కాంట్రాక్టర్ లేదు టెం డర్లు ఫైనల్ కాక నేటికీ హాస్టల్స్‌లో నిత్యఅవసర సరకు లు రాలేవని, గ్యాస్, పాలు, పెరుగు కొనేందుకు వా ర్డెన్ ఉద్దెర, అప్పులు తెచ్చి తెస్తున్నారని చె ప్పారు. రెండు నెలల నుండి కాస్మోటిక్ ఛా ర్జ్‌లు రావడం లేదని ప్రభుత్వం వెం టనే కాస్మోటిక్ ఛార్జ్ ఇవ్వాలన్నా రు. నిత్యవ సరధరలు పెరిగాయాని, పెరిగి న నిత్యవసర ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జ్ లు పెంచాలని కోరా రు. నియోజకవర్గం లో హాస్టల్స్ ల మరమ్మత్తులకు, మౌలిక సదుపాయాలకు ప్రతిపాదనలు పంపాలని . క ళాశాల హాస్టల్ విద్యార్థులకు రెండున్నర ఏళ్లుగా నెలకు 500 వచ్చే ప్యా కెట్ మని నేటికీ ఈ ప్రభుత్వం ఇవ్వక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వేంటనే కళాశాల హాస్టల్ విద్యార్థులకు ప్యాకెట్ మని అందించాలన్నారు. డిగ్రీ కళాశాలలో సీట్లు వచ్చి హా స్టల్స్‌లోసీటు రాక 600 మం ది విద్యార్థులలు టిసిలు తీసుకొని వెళ్లా రన్నారు. వెంటనే మంజూరు అ యిన హాస్టల్ ఉపయోగంలోకి తేవా లాన్నారు. సిద్దిపేట లో 580 మం ది విద్యార్థులు బెస్ట్ అవలేబుల్ స్కూల్స్ కి ఎంపిక కాగా నేటికీ పాఠశాలకు నిధులు రాక విద్యార్థుల మీద భారం వేస్తున్నట్లు చెప్పారు. 202 5–26 సంవత్సరానికి పోస్ట్ మెట్రిక్, ఫ్రీ మెట్రిక్ విద్యార్థులకు స్కాలర్షి ప్‌లు పెండింగ్ లో ఉన్నా యని వెంటనే స్కాలర్షిప్ లు అందించాలని చెప్పారు.. ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్ లకు విద్యార్థుల్లో దరఖాస్తు చేసుకునే లా చొరవ చూపా లని చెప్పారు. ఈ కార్యక్రమం లో సోషల్ వెల్ఫేర్ జి ల్లా అధికా రులు, నోడల్ ఆఫీసర్స్ హాస్టల్స్ వార్డెన్స్ పాల్గొన్నారు.

యువతతోనే 'వికసిత్ భారత్-2047'సాధ్యం



కరువు మండలంగా ప్రకటించడంలో అధికార యంత్రాంగం వైఫల్యం

నర్సంపేట ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం
సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి



ప్రజాపక్షం / నల్లబెల్లి : ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన కరువు పరిస్థితులను ఎదుర్కోవడంలో, రైతాంగంలో అవగా హన కల్పించడంలో అధికార యంత్రాంగం వైఫల్యం చెందిందని వరంగల్ జిల్లా చింతకింది కుమారస్వామి ఆరోపించారు . బుధవారం నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నల్లబెల్లి మండలాన్ని కరువు మండలం గా ప్రకటించడంలో అధికారులు వైఫల్యం చెందారని అన్నారు . నల్లబెల్లిని కరువు మండలంగా ప్రకటింప చేయడంలో నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి కరువు పరిస్థితులపై అధికారులతో సమీక్ష జరుపకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు . నల్లబెల్లి మండలంలో పడే సాధారణ వర్షపాతం 1037.2 మిల్లీమీటర్లు కాగా ఈ సంవత్సరం 511.3 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదై మైనస్ 51 శాతం వర్షాభావ పరిస్థితులలో ఉందన్నారు. ఇంత ఘోరంగా వర్షాభావ పరిస్థితులలో నల్లబెల్లి మండలం ఉన్నా స్థానిక ఎంఎల్ ఏ ముందస్తుగా అధికార యంత్రాంగానికి తగిన సూచనలు చేసి అవసరమైతే క్షేత్ర స్థాయిలో మండలంలో పర్యటించి వాస్తవపరిస్థితులను నివేదిక ద్వారా ప్రభుత్వానికి అందచేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మైనస్ 38 వర్షపాతం నమోదైన మండలాలు కరువు మండలాల జాబితాలో ఉండగా మైనస్ 51 శాతం వర్షపాతం ఉన్న నల్లబెల్లి మండలం కరువు మండలాల జాబితాలో లేకపోవడంలో ఆంతర్యం ఏంటన్నారు. ఈమండల రైతులు వ్యవసాయ కూలీలు ఏం పాపం చేశారన్నారు . రాష్ట్ర ప్రభుత్వం కూడా హడావిడిగా కాకుండా కరువు మండలాల జాబితాను రూపొందించడంలో అధికారయంత్రాంగానికి సరైన మార్గదర్శకాలు జారీ చేయడంతో

తరువాయి 2లో....

మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రభుత్వం





ప్రజాపక్షం/కొడకండ్ల: మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మ క్కపల్లి గ్రామంలో మహిళా భవన నిర్మాణానికి నిర్వహించి న శంకుస్థాపన కా ర్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొని భవన నిర్మా ణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మహిళలకు అవసరమైన మౌలిక సదుపాయాలు క ల్పించడం, మహి ళా సంఘాల కార్యకలాపాలకు అనువైన వసతులు అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. మహిళలు సా మాజికంగా, ఆ ర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన స దుపాయాల కల్పనకు ప్రా ధాన్యం ఇస్తున్నట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యం

గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని రేగుల గ్రామంలో మహిళా భవనం, సిసి రోడ్డు నర్మాణ పనులకు నిర్వ హించిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొని పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో మౌళిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తు న్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నా రు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,పాల్గొ న్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఎ మ్మెల్యేఅన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మ క్కపల్లి గ్రా మంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఎమ్మెల్యే పాల్గొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసు కురావడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కా ర్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రె స్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పంటలు వేసి రైతులు నష్టపోవద్దు

ప్రజాపక్షం/కమలాపూర్: మండలంలోని శనిగరం, దేశరాజుపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేతి బచావో కార్యక్రమం కింద రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి వేణు మాట్లాడుతూ... ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో దృష్ట్యా రైతు సోదరులు యాసంగిలో వరి పంట సాగు చేయకూడదని భూగర్భ జలాలు తగ్గడం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగే అవకాశం ఉన్నందున వరి పంట వేసి నష్టపోకూడదని రైతులకు తగు జాగ్రత్తలు వివరించారు. తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకొని రైతు ఆదాయాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ ప్రతాప్, రహీం, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో చిన్నారుల్లో చురుకుతనం

ప్రజాపక్షం/నర్సంపేట: చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం ద్వారా వారిలో చురుకుతనం పెంపొందుతుందని వల్లభ్ నగర్ అంగన్వాడి టీచర్ వాణి అన్నారు. నర్సంపేట మున్సిపాలిటి పరిధిలోని వల్లభ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో గల అంగన్వాడి కేంద్రంలో టీచర్ వాణి చిన్నారులకు విద్యతో పాటు వివిధ యాక్టివిటి కార్యక్రమాలు చేపడుతున్నారు. అంగన్వాడి టీచర్ వాణి మాట్లాడుతూ మంచి అలవాట్లు, సంభాషణ, పాటలు పూర్వ గణిత భావనలు, శాస్త్రీయం పరిజ్ఞానం, ఆటలు,కథలు, సృజనాత్మకత, భాషా పరిచయం వంటి అత్యంత ముఖ్యమైన విషయాల పట్ల నేర్పించినట్లు తెలిపారు. పిల్లలు చిన్నతనం నుండే అన్ని విధాల అభివృద్ధి చెందడం కోసం నాణ్యమైన విద్యను బోధిస్తూ, పోషకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యతో పాటుచిన్నారులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

వరంగల్ అభివృద్ధికి ఎన్ఐటి సాంకేతిక చేయూత

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: నగర సమగ్రాభివృద్ధికి ఎన్ఐటి వరంగల్ సాంకేతిక సహకారం అందించనుంది. ఈ మేరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్(జిడబ్ల్యూఎంసి), ఎన్ఐటి మధ్య బుధవారం అవగాహన ఒప్పందం కుదిరింది. హనుమకొండ జిల్లా కలెక్టర్, జిడబ్ల్యూఎంసి ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయ్ సమక్షంలో కమిషనర్ టి వెంకన్న, ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా నగర మౌళిక సదుపాయాల అభివృద్ధి, ఘన వ్యర్థాల నిర్వహణ, స్మార్ట్ పట్టణ ప్రణాళిక, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశాల్లో ఎన్ఐటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోనున్నారు. జిడబ్ల్యూఎంసి అధికారులు, ఇంజనీర్లకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కలెక్టర్ రాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనలతో పట్టణ సమస్యలకు మెరుగైన పరిష్కారాలు కనుగొనవచ్చన్నారు. ఎన్ఐటి డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ పరిశోధన ఆధారిత పరిష్కారాలు, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తామని తెలిపారు. ఈ భాగస్వామ్యంతో నగరంలో పౌర సేవలు మెరుగుపడతాయని జిడబ్ల్యూఎంసి కమిషన్ వెంకన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐటి డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ రతీష్ కుమార్, జిడబ్ల్యూఎంసి, ఎన్ఐటి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించడంలో అధికార యంత్రాంగం వైఫల్యం

(మొదటి పేజీ తరువాయి)

పాటు అన్ని పక్షాలను కలుపుకొని ముందుకు పోకుండా, అక్టోబర్ 24న జీవో ఎంఎస్ నెంబర్ 3 2026 ద్వారా కరువు మండలాల జాబితాను విడుదల చేసిన తర్వాత సచివాలయంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడంలో అర్థం ఏమిటుందని ప్రశ్నించారు. అక్టోబర్ 31న కేంద్ర ప్రభుత్వానికి పంపించే కరువు మండలాల జాబితాను హడావిడిగా కాకుండా ఇప్పటికైనా నల్లబెల్లి మండలంతో సహా జిల్లాలో మిగిలిన మండలాలను సమగ్రంగా అధ్యయనం చేసి కేంద్రానికి నివేదించాలన్నారు. లేకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని రకాల సహాయాలను మండలం కోల్పోవడమే కాకుండా, రైతుల ఋణాల వసూళ్లపై , బ్యాంకర్ల ఒత్తిడి పెరగడమే కాకుండా, ఋణాల రీ షెడ్యూల్ వంటి అనేక అంశాలపై రైతాంగం ఇబ్బందులకు గురి అవుతుందన్నారు. ఇప్పటికైనా స్థానిక అధికార ఎంఎల్ ఏ మండల అధికార యంత్రాంగం శాస్త్రీయమైన హేతుబద్ధమైన నివేదికను ప్రభుత్వానికి అందించి కరువు మండలంగా ప్రకటింప చేయాలనీ డిమాండ్ చేశారు.లేని ఎడల పాలకులు మండల రైతులు కూలీలు ప్రజల ఆగ్రహానికి గురి కాకతప్పదు అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పరికి కోర్నెల్ , బిసి హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి చీకటి ప్రకాష్, రైతు సంఘం మండల కార్యదర్శి మామిండ్ల పెద్ద ఐలయ్యలతో పాటు సమావేశంలో రైతులు బూస కుమార స్వామి వైనాల వీరాస్వామి మాజీ ఎంపిటిసి, పాండవుల రాంబాబు బూస లక్ష్మణమూర్తి తాడెం చంద్రమోహన్ , వెనకతాళ్ళ రవి , రాధారపు నరేష్ దిండు బాబు, నాగెల్లి బాబు తదితరులు పాల్గొన్నారు .

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటును నమోదు చేసుకోవాలి

మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్,మాజీ చీఫ్ వినయ్ భాస్కర్



ప్రజాపక్షం / హనుమకొండ : కాకతీయ విశ్వవిద్యాలయ ఉద్యోగులు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటును నమోదు చేసుకోవాలని మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన పల్లి వినోద్ కుమార్, ప్రభుత్వ మాజీ చీఫ్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్‌అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఉద్యోగులు, గ్రాడ్యుయేట్స్‌ను రాబోవు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటు నమోదు చేసుకోవాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిపార్ట్‌మెంట్స్, లైబ్రరీ తిరుగుతూ రిటైర్డ్ ప్రొఫెసర్ చింతకాయల దినేష్ కుమార్, టివిసిసి మాజీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డితో కలిసి విస్తృతంగా ప్రచారం, అవగాహన కల్పించారు.బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్రోల్మెంట్ సెంటర్‌ను ప్రారంభించారు.యూనివర్సిటీ ఉద్యోగులు, విద్యార్థులు, పరిశోధక విద్యార్థులను కలిసి ఓటు నమోదుపై ఆరా తీశారు.యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లను కలిసి సాంఘిక బాధ్యతగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు బాధ్యతను తీసుకోవాలని వినోద్ కుమార్ సూచించారు.ప్రశ్నించే తత్వానికి, పోరాట పటిమకు నిలయం కాకతీయ విశ్వవిద్యాలయం అని, అట్లాంటి ఈ నేలపై ప్రశ్నించడం నేర్చుకున్న కాకతీయ కన్న బిడ్డలుగా నిరంతరం ప్రశ్నించే గుణాన్ని ప్రదర్శిస్తారని,అట్లాంటి ప్రశ్నించే హక్కును పొందాలంటే ఓటరుగా నమోదు కావాల్సిన గురుతర బాధ్యతలను వినయ్ భాస్కర్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి కేయు అధ్యక్షులు బైరపాక ప్రశాంత్, ఇన్‌చార్జి డాక్టర్ జెట్టి రాజేందర్, విద్యార్థి నాయకులు కత్తెరపల్లి దామోదర్, కలకోటి సుమన్, లంక రాజగోపాల్, పిల్లల నాగరాజు, సంగాని సూర్యకిరణ్, కందికొండ తిరుపతి, పిన్నింటి విజయ్ కుమార్, కొనుకటి ప్రశాంత్, పస్తం అనిల్, ఎండి ఇస్మాయిల్, వీరస్వామి, సీనియర్ నాయకులు డాక్టర్ బండి రజిని కుమార్, డాక్టర్ వీరేందర్, పొలపల్లి రామ్మూర్తి, నల్లతీగల శ్రీకాంత్ పాల్గొన్నారు

టిపిసిసిఎస్‌సి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తుల్ల రవి



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : టిపిసిసిఎస్‌సిడిపార్ట్‌మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తుల్ల రవికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు నియామక ఉత్తర్వుల ప్రతిని హన్మకొండ నుబేదారిలోని క్యాంపు కార్యాలయంలో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్‌సి డిపార్ట్‌మెంట్ రాష్ట్ర అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎస్‌సి డిపార్ట్‌మెంట్ అభివృద్ధికి కృషి చేస్తూ, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో తుల్ల రవి విజయవంతంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎస్‌సి డిపార్ట్మెంట్ విస్తరణకు తుల్ల రవి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, అంకితభావంతో పనిచేసి రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు వెంకన్న గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి, ఐనవోలు మాజీ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, కొత్తపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ఐఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు పోశాల మధుకర్ గౌడ్,ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి దీకొండ ఉపేందర్,ఒబిసిజిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరి,సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షులు దుబ్బ అంజన్న,ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు దామర ప్రశాంత్, ఎస్‌సిసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య ,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సిరికొండ పరామర్శ

ప్రజాపక్షం/చిట్యాల: చిట్యాల మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను మాజీ స్పీకర్ శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారి పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు. మండలంలోని వెంచరామి గ్రామంలో మృతి చెందిన పబ్బా రాములు కుటుంబ సభ్యుల్ని పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అదే గ్రామంలో పాము కాటుకు గురై చికిత్స పొంది ఇంటికి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం నరేందర్‌ను పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు. ఇదే మండలం నవాబుపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన చెక్క నరసయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబ పెద్దలు మృతి చెందడం చాలా బాధాకరమని బాధితులు తమ బాధను దిగమింగుకోవాలన్నారు. ఆపద బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. వెంచరామి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నవాబుపేట గ్రామంలోని నాయకులు తీగల బాలకృష్ణ, మోత్కూరి సంతోష్, దువ్వల ప్రవీణ్, చెక్క రవి, కత్తెరసాల సారయ్య, దిలీప్ మేకల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుపై అవగాహన

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ 6వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం డివిజన్ ఇన్‌చార్జ్, మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అరుహులైన ఓటరు నమోదుపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక మాజీ కార్పొరేటర్ చెన్నం మధు పాల్గొని పట్టభద్రులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు చేయించాలని, ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి సీతక్క పర్యటనను విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/వెంకటాపూర్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైదాకుల అశోక్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి సూచనల మేరకు వెంకటాపూర్ మండల కేంద్రంలో జరుగనున్న చేన్నోజు శ్రీనివాస్ నూతన పిఏసిఎస్ చైర్మన్ ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న తెలంగాణా రాష్ట్ర మంత్రి సీతక్కకు స్వాగతం పలికే విషయమై,మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మండల నాయకులు,జిల్లా నాయకులు,రాష్ట్ర నాయకులు,ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌లు, గ్రామకమిటీ అధ్యక్షులు,మండలంలోని కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు బండి.శ్రీనివాస్ కోరారు.

అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ప్రజాపక్షం /నడికూడ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన పట్టభద్రులు ఓటర్ గా నమోదు చేసుకోవాలని నడికూడ మండల తహసీల్దార్ రాణి సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని పేర్కొన్నారు.అర్హత ఉన్నప్పటికీ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోకపోతే భవిష్యత్తులో ఓటు వేసే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితి ఉంటుందని అందువల్ల అర్హులైన పట్టభద్రులు అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత హెల్ప్ డెస్క్‌లను సంప్రదించి,ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.

అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు: ప్రకాష్

ప్రజాపక్షం/రాయపర్తి: అర్నబ్ తుఫాన్ ప్రభావంతో రానున్న 24గంటల నుండి 48 గంటల్లో మండలంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. అత్యవసరమైతే తప్ప వృద్ధులు, గర్భిణులు, చిన్న పిల్లలు బయటకు రావద్దని తెలిపారు. పాత మట్టి ఇళ్లు, బలహీనమైన పైకప్పులు ఉన్న వారు సురక్షిత ప్రాంతాలకు లేదా గ్రామ పంచాయతీ కల్పించే పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. రైతులు కోసిన పంటలను, ధాన్యాన్ని తడవకుండా సురక్షిత ప్రదేశాల్లో భద్రపరచుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారని, ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా సహాయం కొరకు వెంటనే మీ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని లేదా అధికారులను సంప్రదించాలని అన్నారు.

ముల్కనూర్ వివేకానంద యూత్ నూతన కార్యవర్గం

ప్రజాపక్షం/భీమదేవరపల్లి : ముల్కనూర్ కు చెందిన వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కార్యవర్గ సమావేశంలో అధ్యక్షుడిగా గుడికందుల శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడుగా గుడికందుల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు పిల్లల శ్రీధర్,ప్రధాన కార్యదర్శి గనవేని విజయ్,కోశాధికారి గుడికందుల శ్రీనివాస్, సహాయ కోశాధికారి దూలం జగన్,గౌరవ అధ్యక్షులు సకినాల రమేష్,బైరి సదానందం,కమిటీ సభ్యులుగా గుడికందుల సదానందం, భువనగిరి గణేష్,గుడికందుల రాజయ్య,పెట్టం యుగంధర్, ఉడుత శ్రీనాథ్, బైరి రాంబాబు,బసవరాజు రమేష్,బైరి మోహన్ లను ప్రకటించారు.

యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజా రెడ్డి



ప్రజాపక్షం/ వరంగల్ : పొగాకు రహిత యువతే లక్ష్యమని, యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజా రెడ్డి అన్నారు. వరంగల్ లోని మామునూర్ మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తర గతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజా రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పొగాకు విని యోగం వల్ల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలు వంటి అనేక తీవ్రమైన ఆరో గ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. సిగరెట్లు, బీడిలు, గుట్కా, ఖైనీ వంటి పొగాకు ఉత్పత్తులకు యువత దూ రంగా ఉండాలని సూచించారు. చిన్న వయస్సులోనే పొగాకు అలవాట్లకు బానిసైతే భవిష్యత్తులో ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. విద్యార్థులు ఆ రోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజ లకు పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవ గాహన కల్పించాలని పిలుపునిచ్చారు. పొగాకు రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాల న్నారు. ఈ అవగాహన కార్యక్రమంలు బుధవారం నుం డి డిసెంబర్ 26 వరకు అన్ని పాఠశాల, కళాశాల ల లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఫొగ్రాం అధికారి డాక్టర్ ఇక్తిదార్ అహ్మద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పైడిపల్లి వైద్య అధికారి డా.జునైద్ ఖాన్, డిపిసిలు ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్ కర్ణ, స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

కుల వివక్షత తొలగితేనే దేశాభివృద్ధి

ప్రజాపక్షం/జనగామ టౌన్: కుల వివక్షత, సా మాజిక అసమానతలు తొలగినపుడే దేశాభివృద్ధి సాధ్యమని సామాజిక సమరసతా వేదిక జా తీయ సాంస్కృతిక విభాగ కన్వీనర్ అప్పాల ప్ర సాద్ అన్నారు. సంత్ శిరోమణి గురు రవిదాస్ 650వ జయంతి ఉత్సవాల సందర్భంగా జనగా మ కెమిస్ట్రి భవన్‌లో 25 గ్రామాల కుల సం ఘాల పెద్దల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అం టరానితనాన్ని రూపుమాపి, అన్ని వర్గాల వారు ఐకమత్యంతో పండుగలు, సామాజిక కార్యక్ర మాలు నిర్వహించాలని సూచించారు. యువత కుల వివక్షకు దూరంగా ఉంటూ స్నేహభావం తో అభివృద్ధి వైపు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నీలం స్వామి, ఎస్పీఆర్ స్కూల్ కరెస్పాండెంట్ వీరేందర్, సత్యం, నరసింహ చారి, రాజు, శ్రీనివాస్, తదిరులు పాల్గొన్నారు.

శిలాఫలకాలకే పరిమితమైన అభివృద్ధి పనులు



ప్రజాపక్షం/టేకుమట్ల: జయశంకర్ భూపాలప ల్లి జిల్లాలోని మండ లంలో అభివృద్ధి కార్యక్ర మా లు శంకుస్థాపనలు శిలాఫలకాలకే పరిమిత మయ్యాయని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కా ర్యదర్శి మారేపల్లి సంతోష్, మండల కార్యద రిశ అశ్వద్ధామ విమర్శించారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని సంద ర్శించి వా రు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో శిలాఫలకా లు ఏర్పాటు చేస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు. వివో బిల్డింగ్ నిర్మాణంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన పనులు సైతం ఇప్పటి వరకు ప్రారంభానికి నో చుకోలేదని వారు పేర్కొ న్నారు. ప్రజలకు అవసరమైన మౌళిక సదుపా యాలు కల్పించాల్సిన పా లకులు, అధికారులు శంకుస్థాపనలు చేయడం, శిలాఫలకాలు ఏర్పాటు చేయడానికి పరిమితమవుతున్నారని వారు విమర్శించారు. అభివృద్ధి ప నుల పేరుతో ప్రచారం చేసుకోవడంపై చూపుతు న్న శ్రద్ధను, పనులు ప్రారంభించి పూర్తి చేయడం లో చూపడం లేదని మండిపడ్డారు. ప్రజాధనం, పనులు ప్రారంభించి పూర్తి చేయడంలో చూప డం లేదని మండిపడ్డారు. ప్రజాధనం, ప్రజా అ వసరాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమా లను నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని వారు అ న్నారు. వివో బిల్డింగ్‌తో పాటు అంగన్‌వాడీ కేం ద్రాలకు సంబంధించిన పనులను వెంటనే ప్రా రంభించి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. శిలాఫలకాలకే పరిమితం కా కుండా ప్రజలకు వాస్తవంగా ఉపయోగపడే అభి వృద్ధి పనులను చేపట్టాలని సిపిఐ(ఎంఎల్) లిబ రేషన్ నాయకులు కోరారు.

బిఆర్ఎస్‌లో అందరు కెసిఆర్ గ్రూపే



ప్రజాపక్షం /జనగామ: బిఆర్ఎ స్‌లో అందరు కెసిఆర్ గ్రూపే, వేరే గ్రూప్ ఉండదు, అందకే అందరు కలిసికట్టుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధ వారం స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ తాటి కొండ రాజయ్య ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో లింగాలఘనపురం, రఘు నాథపల్లి మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచే యగా 2021లో ప్రతికూల పరిస్థితుల మధ్య పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేసి తనను గెలిపించారన్నారు. గ్రామాల్లో గ్రాడ్యుయేట్లు తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికి వారి ద్వారా ఇతరు లపై కూడా ప్రభావం ఉంటుంద న్నారు. పార్టీల్లో వేరు, వేరు వర్గాలు లేవని అందరిదీ కెసిఆర్ వర్గమే అన్నారు. వ్యక్తిగత ప్రాధాన్యతలు, విభేదాలను పక్కనబెట్టి పార్టీ విజయం లక్ష్యంగా పనిచేయాల న్నారు. ఓటరు నమోదుకు డిగ్రీ సర్టిఫికేట్, నివాస ధృవీ కరణ పత్రం ఫోటో అవసరమని పల్లా వివరించారు. ప్రతి గ్రామంలో ఎంత మంది ధరఖాస్తు చేశా రో ఎంత మందికి ఆమోదం లభించిందో వివరాలతో కూడిన జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఈ నెల 30, 31 తేదీ ల్లోగా ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేసేలా కృ షి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జీ నాగుర్ల వెంకటేశ్వర్లుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలి

మాజీ స్పీకర్ మధుసూదనాచారి



ప్రజాపక్షం/భూపాలపల్లి: ఎన్నో సంవత్సరాలుగా ప్రజ లకు వైద్య సేవలందిస్తూ ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను ప్రభుత్వం వెం టనే క్రమబద్ధీకరించి ఉద్యోగుల న్యాయమైన సమస్యల ను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని మాజీ శాస నసభాపతి, ప్రస్తుత శాసనమండలి సభ్యుడు ప్రభుత్వా న్ని కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జాతీ య ఆరోగ్య మిషన్ ఉద్యోగుల సమ్మె బుధవారం 16వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్లను ప్ర భుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు బోనాలతో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించా రు. ఏళ్ల తరబడి ప్రజలకు వైద్య సేవలందిస్తున్న తమ స మస్యలను ప్రభుత్వం నిరక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

నమ్మెకు మాజీ స్పీకర్ సంఘీభావం

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల నిరసనకు మాజీ శాసనసభాప తి, ప్రస్తుత శాసనమండలి సభ్యుడు, భారత రాష్ట్ర సమి తి శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూద నాచారి సంఘీభావం ప్రకటించారు. సమ్మె చేస్తున్న ఉ ద్యోగులకు తన మద్దతు తెలిపారు. ఉద్యోగుల న్యాయ మైన సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయా లని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్య కా ర్యాచరణ సమితి జిల్లా అధ్యక్షుడు బడితల రమేష్, ప్ర ధాన కార్యదర్శి మధు, ఉపాధ్యక్షుడు వైద్యుడు రఘు రాం, సలహాదారులు శ్రీనివాస్, ప్రభాకర్, జిల్లా సమ న్వయకర్త ప్రవీణ్, వైద్యులు జగదీష్, విజయ్, బాలకృ ష్ణ, ప్రచార మాధ్యమాల బాధ్యుడు రాజు, కృష్ణవేణి, పా ర్వతితో పాటు సహాయక నర్సులు, సిబ్బంది నర్సులు, ఔషధ పంపిణీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 14న హైదరాబాద్‌లో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

ఎవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య పిలుపు



ప్రజాపక్షం/చిట్యాల: అంబేద్కర్ యువజన సంఘం ఆ విర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నవంబర్ 14న హైదరాబా ద్‌లో నిర్వహించే గోల్డెన్ జూ బ్లీ ఉత్సవాలను విజయ వంతం చేయాలని సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అ వార్డు గ్రహీత పుల్ల మల్లయ్య పిలుపునిచ్చారు. చిట్యాల మండల కేంద్రంలో సంఘం నాయకులు గురుకుంట్ల కి రణ్, మాసు రాజ య్యలతో కలిసి ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నవంబర్ 14న మధ్యాహ్నం 1గంటలకు ఉత్సవాలు నిర్వహి ంచను న్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా క్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయా లతో, ఆయన పేరుతో డా క్టర్ బేబీ రాజు స్థాపించిన అంబేద్కర్ యువజన సంఘ ం ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకోవడం గర్వకారణమన్నారు. గ్రామస్తాయి నుండి సంఘం నాయకులు, అం బేద్కర్ వాదులు, మేధావులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులు, వివిధ సంఘాల ప్రతిని ధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు కులమతా లకు అతీతంగా హాజరై ఉ త్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అంబేద్క ర్ ఆశయాల సాధనకు సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజాపక్షం/ములుగు: విద్యార్థులు సామాజిక ఒత్తిళ్లకు లొంగకుం డా ధైర్యంగా చెడు వ్యసనాలకు 'నో' చెప్పాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సూచించారు. చదువుతో పాటు క్రీడలు, పౌష్టికాహారం, వ్యాయామానికి ప్రాధాన్యమివ్వాలని పిలుపునిచ్చా రు. నషా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధ వారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో క లెక్టర్ విద్యార్థులతో కలిసి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వర్చువ ల్ సందేశాన్ని వీక్షించారు. అనంతరం అవగాహన పోస్టర్‌ను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్నేహితుల ఒత్తి డితో సరదాగా ఒక్కసారి ప్రయత్నిద్దామనే ఆలోచనతో మత్తు పదా ర్థాల బారిన పడవద్దన్నారు. పాఠశాల దశ నుండే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, క్రీడల్లో పాల్గొంటూ పౌష్టికాహారం, తగిన ని ద్రకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి రాజిరెడ్డి, కోశాధికారి శిరుప సతీష్ కుమార్, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్‌లో కూలిన సీలింగ్

ప్రజాపక్షం/గణపురం: మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ శాఖలో బుధవారం మధ్యాహ్నం పెను ప్రమాదం తప్పింది. బ్యాంక్ కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్న సమయంలో పైకప్పున కు ఉన్న ఫాల్స్ సీలింగ్ ఒక్కసారిగా కుప్పకూలింది. వివరాల్లోకి వెళ్తే రోజూ మాదిరిగానే మధ్యాహ్నం వేళ ఖాతాదారులు నగదు లావాదే వీల నిమిత్తం కౌంటర్ల వద్ద వేచి ఉన్నారు. అదే సమయంలో బ్యాం కు పైభాగంలోని సీలింగ్ షీట్లు, సపోర్ట్ ప్రేములు పెద్ద శబ్దంతో కౌం టర్లపై వినియోగదారులు నిల్చున్న ప్రదేశంలో పడిపోయాయి. ఈ ఊహించని ఘటనతో బ్యాంకులోని ఖాతాదారులు, సిబ్బంది భ యాందోళనకు గురై కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో కొందరు వినియోగదారులకు స్వల్ప గాయాలయ్యా యి. అదృష్టవశాత్తు పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీ ల్చుకున్నారు. సీలింగ్ శకలాలు కంప్యూటర్లు, క్యాష్ కౌంటర్లపై పడ డంతో కార్యకలాపాలు తాత్కాలికంగా స్తంభించిపోయాయి.

సాంస్కృతిక కళా బృందంతో ఎల్ నినో ప్రభావంపై అవగాహన

ప్రజాపక్షం/మహాదేపూర్; జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ప్రజాసంబంధాల అధికారి శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి సెగ్గెం విరీవ నేతృత్వంలో బుధవారం మండల కేంద్రంలో ఎల్ నినో ప్రభావంపై కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కళాకారులు తమ పాటలు మాటలు, కళా రూపాల ద్వార ఎల్ నినో కారణంగా వతావరణంలో సంభ వించే మార్పులు కరువు పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పిం చారు.మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవ సాయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించా రు.రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని,అందుబాటు లో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ,వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల సాగుపై ని ర్ణయాలు తీసుకోవాలని కళాకారులు ప్రదర్శన ద్వారా వివరించా రు.ఎల్ నినోపై అవగాహన పెంచుకుని ముందస్తు జాగ్రత్తలు పా టించడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు ప్రజ లకు సులభంగా అర్థమయ్యేలా జానపద గీతాలు,కళా రూపాల ద్వారాసామాజిక అవగాహన కల్పించడం తెలంగాణ సాంస్కృతిక సారథి లక్ష్యమని ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కళాబృందాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్ర మంలో కళాకారులు సెగ్గెం శిరీశ,గడ్డం నాగమణి,కాస స్వాతి,ఆత్మ కూరి మహేందర్,కమ్మల ప్రవీణ్ కుమార్,ఓనపాకల కుమార్,చిలు ముల మధుబాబు పాల్గొన్నారు.

నైన్ పాక సర్పంచ్ భాస్కర్‌కు పితృవియోగం

ప్రజాపక్షం/చిట్యాల: మండలంలోని నైన్‌పాక గ్రామ సర్పంచ్ నక్క భాస్కర్ తండ్రి నక్క కొమురయ్య ఆకస్మికంగా మృతి చెందారు. వి షయం తెలుసుకున్న భూపాలపల్లి ఎంఎల్‌పి గండ్ర సత్యనారాయ ణరావు బుధవారం నైన్‌పాక గ్రామానికి వెళ్ళి సర్పంచ్ భాస్కర్, ఆ యన సోదరుడు రాజయ్యతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శి ంచి ఓదార్చారు. కొమురయ్య మృతితో గ్రామంలో విషాదం నెలకొ ంది. అంత్యక్రియలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గూ ట్ల తిరుపతి, కాంగ్రెస్ నాయకులు, మండలంలోని పలువురు సర్ప ంచ్‌లు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుడు విజయ్ గౌడ్‌కు పరామర్శ

ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ ఒకటవ వార్డు సభ్యుడు మేరుగు విజయ్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో వరంగల్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం కోలుకుని ఇంటికి చేరుకున్న ఆయనను బిఆర్ఎస్ నెక్కొండ మండల అధ్యక్షుడు సంఘని సూరన్నతో పాటు పలువురు నాయకులు, ప్రముఖులు పరామర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ ఎంపిపి రమేష్, వరంగల్ జిల్లా మోకు దెబ్బ గౌడ సంఘం అధ్యక్షుడు కారింగుల సురేష్ గౌడ్, సీనియర్ పాత్రికేయులు పులుసం పూర్ణచందర్ గౌడ్, ఉల్లె రావు ప్రభాకర్ విజయ్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.

బదిలీపై వెళ్తున్న డిటికి ఘన సన్మానం

ప్రజాపక్షం/వెంకటాపురం(నూగురు): మండల ఎమ్మార్వో కార్యలయం నుండి ములుగు బదిలీ పై వెళ్తున్న సందర్భంగా డిటి మహెందర్‌కి బుధవారం రోజున బిఆర్ఎస్ అధ్యక్షుడు గంప రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శాలువాతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎంఆర్ఒ కార్యలయ సిబ్బంది, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గెడ్డం వివేక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

ప్రజాపక్షం/పాలకుర్తి: ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని మాజీ మంత్రి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో లోని టెంపుల్ కాలనీలో పనిచేస్తున్న ఇమ్మడి అశోక్ ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు.అనంతరం మండలం లోని దర్దెపల్లి గ్రామానికి చెందిన గణపురం సురేష్, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆయనను పరామర్శించారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

పసునూరి నాగేశ్వర్ మృతి బాధాకరం



ప్రజాపక్షం/పాలకుర్తి: మండలం లోని ఈరవెన్ను గ్రామానికి చెందిన నాగేశ్వర్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని గ్రామ సర్పంచ్ గాదరి కుమారస్వామి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ అన్నారు. బుధవారం నాగేశ్వర్ మృత దేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోనె మహేందర్, సత్తిరెడ్డి, అనుముల రమేష్ ఎల్లయ్య, కోడిశాల బాబు, రాజశేఖర్, జయ, సుధాకర్, ఐలయ్య, అనిల్, మహేందర్ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్, ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/లింగాలఘణపురం:పద్మశ్రీ మందకృష్ణ మాది గ ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్ ఎంఎస్ఎఫ్, సంస్థాగత నిర్మాణంలో భాగంగా చదువు పోరాటం అనే నినాదంతో విద్యార్థినాన్ని యువతను ఉద్యమంలో మమేకం చేస్తూ శ క్తివంతంగా మలచాలనే పిలుపు ప్రకారం మండల కేందర్ం లో ఎంఆర్‌పిఎస్ ఎమ్మెస్ ఎఫ్ గ్రామ కమిటీలను ఎంఆర్ పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి గట్ట గల్ల బాబు ఎంఆర్ పిఎస్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేష్ ఆధ్వర్యంలో కమిటీలను వేయడం జరిగింది. ఎంఆర్‌పిఎస్ గ్రా మ శాఖ అధ్యక్షుడు రాగల మధు, అధికార ప్రతినిధిగా ప్యా ట పవన్, ప్రధాన కార్యదర్శిగా ప్యాట భాస్కర్, ఉపాధ్యక్షులుగా బర్రె కరుణాకర్, బందారపు కరుణాకర్, కార్యదర్శుడిగా ప్యాట సంతోష్, నక్క వంశీ, సహాయ కార్యదర్శిగా ప్యాట నాగరాజు, గట్ట గల్ల బిక్షపతి, సోషల్ మీడియా ఇన్ చార్జి రాగల్ల రాజేష్, గౌరవ సలహాదారులు, కుంటి రామచందర్, రాగల్ల ఆనంద్, ప్యాట యాకయ్య, కుంటి భీమ య్య, జీడిగల్ల విజయ్, రాగల్ల ఎల్లేష్, మేడ శ్రీనివాస్ జహ ంగీర్, ప్యాట మహేందర్ లను ఎన్నుకోవడం జరిగింది.

ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీ ఎన్నిక

గ్రామ శాఖ అధ్యక్షుడిగా గట్టగల్ల అజయ్, అధికార ప్రతినిధిగా బండ అఖిల్, ప్రధాన కార్యదర్శిగా నక్క విష్ణు చరణ్, ఉపాధ్యక్షులుగా కుంటి సాగర్, గడ్డం హరి ప్రసాద్, కార్యదర్శులుగా గట్ట గల్ల ప్రశాంత్, ఉడుగుల ముఖేష్, సహాయ కా ర్యదర్శులుగా ప్యాట దుర్గాప్రసాద్, నక్క శశిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ రాగల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమకారుడిపై హత్యాయత్నం హేయం

న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తాం..
ఎల్‌హెచ్‌పిఎస్ ఎంసిపిఐ నేతల హెచ్చరిక



ప్రజాపక్షం/గూడూరు: ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం అక్రమ భూదందాలకు వ్యతిరేకంగా గళమెత్తినందుకే తెలంగాణ ఉద్యమకారుడు బానోత్ రామన్న నాయక్ పై హత్యయత్నం జరిగిందని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమానాయక్ ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటి సభ్యులు పానుగంటి నర్సయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గూడూరు మండలం ఏపూరు గ్రామానికి చెందిన రామన్న నాయక్‌ను బుధవారం వారు పరామర్శించి దాడికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో 1/70 చట్టాన్ని కాలరాస్తూ సాగుతున్న రియల్ ఎస్టేట్ అక్రమాలను ప్రభుత్వ భూముల ఆక్రమణలను నిలదీస్తున్నారన్న కక్షతోనే భూస్వాములు ఈ ఘాతుకానికి ఒడిగట్టారని నేతలు ఆరోపించారు. ప్రజల కోసం నిలబడే వ్యక్తులు ఉన్నా పోలీసులు ఉపేక్షించకుండా సమగ్ర దర్యాప్తు జరపాలని దాడికి పాల్పడిన వారిపై కుట్రదారులపై ఎస్సి,ఎసటి అట్రాసిటి చట్టం కింద కఠన కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితుడికి పూర్తి న్యాయం జరిగే వరకూ న్యాయపోరాటం ఆగదని నిందితులను శిక్షించడంలో జాప్యం చేస్తే ప్రజాసంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ నేతలు బానోత్ రాందాస్‌నాయక్ భానోత్ చందులాల్ నాయక్ డీఎస్ఎఫ్ఐ ప్రతినిధులు బానోత్ దేవేందర్ శివవర్మ నాయక్ లావుడియా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా కాకుల మర్రి

రూ.70 వేల బ్యాటరీలు మోటార్లు అందజేత

ప్రజాపక్షం/గోవిందరావుపేట: ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని బిఆర్ఎస్పి ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మ ణ్ బాబు కాకులమర్రి ప్రదీప్‌రావు అన్నారు. గోవిందరావుపేటమండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన వికలాంగుడు జల్లెల్ల రమేష్‌కు సుమారు రూ.70 విలువైన రెండు బ్యాటరీలు రెండు మోటర్లను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. నడుము విరగడంతో మంచానికే పరిమితమైన రమేష్‌కు ఎలక్ట్రిక్ వీల్‌చైర్ ఎంతో అవసరం అయితే వీల్‌చైర్‌కు సంబంధించిన బ్యాటరీలు మోటర్లు పాడవడంతో ఆయన కదలికలకు తీవ్ర ఇబ్బందులు . ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్పి ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మ ణ్ బాబు స్పందించారు. ఆయన చొరవతో కాకులమర్రి ప్రదీప్‌రావు సుమారు రూ.70 వేల విలువైన రెండు బ్యాటరీలు రెండు మోటర్లను రమేషకు అందజేశారు. వీల్‌చైర్‌కు అవసరమైన పరికరాలను సమకూర్చడం ద్వారా రమేష్‌కు రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు స్వతంత్రంగా కదిలేందుకు తోడ్పడినట్లయింది. ఈ కార్యక్రమంలో మొద్దులగూడెం బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గజ్జి ఎలంధర్ మండల నాయకుడు పోరిక రవికిరణ్ పసర మాజీ ఎంపిటిసి స్వరూప మాజీ ఎంపిటిసి లకావత్ చందులాల్ మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ సర్పంచులు మాలోత్ గాంధీ బానోత్ సీతారాం పసర 4వ వార్డు ఏకుల ధనుంజయ్ 13వ వార్డు సభ్యుడు కత్తుల సారయ్య 14 వ వార్డు సభ్యురాలు బక్క సరిత గోవిందరావుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కనపల్లి రమేష్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

తాడ్వాయి, వాజేడు, కన్నాయిగూడెంలను కరువు మండలాలుగా గుర్తించాలి

తుడుందెబ్బ జాతీయ ఉపాధ్యక్షుడు పొడెం బాబు డిమాండ్

ప్రజాపక్షం/కన్నాయిగూడెం: ములుగు జిల్లాలోని తాడ్వాయి, వాజేడు, కన్నాయిగూడెం, మండలాలను కూడా కరువు మండలాలుగా గుర్తించాలని తుడుందెబ్బ జాతీయ ఉపాధ్యక్షుడు పొడెం బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఏటూరునాగారం ఐటిడిఏ ఆవరణలో మాట్లాడుతూ ఇప్పటికే ములుగు జిల్లాలోని కరువు మండలాలుగా గుర్తించిన నాలుగు మండలాల కంటే ఈ మూడు మండలాల్లోనే కరువు ప్రభావం అధికంగా ఉందని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు, పంటల నష్టం కారణంగా రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. పూర్తిస్థాయి ఏజెన్సీ ప్రాంతాలుగా ఉన్న తాడ్వాయి, వాజేడు, కన్నాయిగూడెం, మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో పంట నష్టం, వర్షపాతం, వ్యవసాయ పరిస్థితులపై సమగ్ర పరిశీలన జరిపి అర్హత ప్రమాణాల ఆధారంగా ఈ మూడు మండలాలను కరువు మండలాలుగా గుర్తించాలని కోరారు. అర్హులైన ఆదివాసీ రైతులకు పంట నష్టపరిహారం, కరువు సహాయక చర్యలు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పొడెం బాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిసే బాలకృష్ణ,ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

పిన్నింటి అనిల్ రావుకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాపక్షం/పర్వతగిరి : ఇటీవల అనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కల్లెడ పిఏసిఎస్ చైర్మెన్ పిన్నింటి అనిల్ రావు ఇంటికి తిరిగి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు ఆయనను పర్వతగిరిలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా అనిల్ రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సావిత్రి, వరంగల్ డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, ఎల్టియం కోఆర్డినేటర్ కొందూరు వెంకటరెడ్డి, చౌటపల్లి సొసైటీ చైర్మన్ కుమారస్వామి, వర్ధన్నపేట మండల అధ్యక్షులు పోశాల వెంకన్న,వర్ధన్నపేట సొసైటీ చైర్మెన్ అబ్బిడి రాజిరెడ్డి,మాజీ ఇల్లంద మార్కెట్ చైర్మెన్ నరకుడు వెంకటయ్య, పర్వతగిరి మండల మహిళ అధ్యక్షురాలు సువార్త, మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నే బాబురావు,వడ్లకొండ గ్రామ శాఖ అధ్యక్షులు దెక్క అనిల్, జిల్లా నాయకులు, మండల నాయకులు, సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన పిఎంశ్రీ జిల్లా స్థాయి క్రీడలు

ప్రజాపక్షం/ మహబూబాబాద్: పిఎంశ్రీ మహబూబాబాద్ జిల్లా స్థాయి ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్,అథ్లెటిక్స్ క్రీడలు విజయవంతంగా నిర్వహించారు. రెండు రోజులపాటు నిర్వహించిన ఈ క్రీడలకు జిల్లాలోని 23 పిఎం శ్రీ పాఠశాలల బాలబాలికల క్రీడాకారులు 1200 మంది హాజరయ్యారు. బుధవారం జరిగిన ముగింపు క్రీడలకు ముఖ్య అతిథులుగా ఎసిజి మండల శ్రీరాములు, మరియు ఎఎంఒ వెంకటేశ్వర్లు, స్కూల్ గేమ్స్ జిల్లా సెక్రెటరీ వాసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, చదువును కూడా నిర్లక్ష్యం చేయవద్దని, క్రీడలతో క్రమశిక్షణతో కూడిన ప్రవర్తన అలవరుతుందని తద్వారా చదువులో రాణిస్తారని సూచించారు.అనంతరం విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేయడం జరిగింది. వ్యాయామ ఉపాధ్యాయులు రామయ్య,శంకర్ నాయక్, బిక్షపతి,అవారి శ్రీనివాస్, పిల్లి కాశీనాథ్, రామ్మూర్తి, మహంకాళి వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, వీరభద్రం, జక్కి నాగేశ్వరరావు, శ్రీనివాస్,అరుణ,గీత, నిర్మల, రాజకుమారి, కొమరయ్య పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/బచ్చన్నపేట: నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు మహ్మద్ మసూద్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆల్వాల నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు రమేష్, సిద్దులగుట్ట చైర్మన్ ఈదులకంటి వెంకటరెడ్డి, నాయకులు హరీష్, నారాయణరెడ్డి, బాలరాజు, శ్రీనివాస్, రమేష్, మహిపాల్‌రెడ్డి, ప్రకాష్, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోక్సో చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు



ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆ ధ్వర్యంలో బుధవారం ఓబుల్ కేశ్వాపూర్ జెడ్‌పిహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు పోక్సోచట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జి ల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శంకర శ్రీదేవి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది మ ంచాల రవీందర్ మాట్లాడుతూ 18 ఏళ్లలోపు బాలబాలికల రక్షణే పోక్సో చట్టం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ చట్టంపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు పడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం రవీంద్ర, హెచ్ఎం వాసుదేవ రెడ్డి, పీఎల్వీ జితేందర్, నరసింహారెడ్డి,పాల్గొన్నారు.



ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/జనగామ : రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నివాసంలో బుధవారం ఘనంగా జరిగాయి. పట్టణ అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రజా నాయకుడన్నారు. ప్రజల కోసం పని చేస్తున్నారని, రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు విరివిరిగా అందించడం కోసం కృషి చేస్తున్నారన్నారు. అంతకు ముందు ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరి లక్ష్మి నర్సింహ్మస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొత్త కరుణాకర్‌రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాస్, జనగామ మండల అధ్యక్షులు గుండా శ్రీధర్‌రెడ్డి, జనగామ మున్సిపల్ కౌన్సిలర్ ఆరుట్ల లోకమంతరెడ్డి, చెంచారపు కరుణాకర్‌రెడ్డి, మిద్దెపాక భాస్కర్, బొక్క భరద్వాజ్, నీరటి రజిని, అండాలు, కడమంచి సుశీల, రమేష్, నాయకలు వంగాల కళ్యాణి, మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సర్వల నరసింగరావు పాల్గొన్నారు.

రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలి

మండల వ్యవసాయాధికారి వీరభద్రం

ప్రజాపక్షం/రాయపర్తి : ఆర్నబ్ తుఫాన్ ప్రభావం వలన రైతులు వరి కోతలను రెండు రోజులు వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి గుమ్మడి వీరభద్రం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజుల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరి కోతలను వాతావరణాన్ని గమనిస్తూ పంటను కోయాలని అన్నారు. కోసిన వరి ధాన్యం, పత్తి పంట ఉంటే, టార్పాలిన్ పరదాలతో కప్పి భద్రపర్చుకోవాలని అన్నారు.

పోలీస్‌ల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

ప్రజాపక్షం/జనగామ : పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని కామాక్షి పంక్షన్ హాల్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిభిరాన్ని డిసిపి రాజమహేంద్ర నాయక్ ప్రారంభించారు. పెద్ద ఎత్తున యువత, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పోలీసులు, ఉద్యోగులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డిసిపి రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కంటే రక్తదానం ఎంతో విలువైందన్నారు. రక్తం దానం చేస్తున్నామంటే ఒక వ్యక్తికి ప్రాణం దానం చేస్తున్నట్లుగా భావించాలన్నారు. ప్రధానంగా మద్యపానానికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూస పర్వతాలు, సిఐ సత్యనారాయణరెడ్డి,ఎస్‌ఐలు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బిసి–ఏలో చేర్చొద్దు

గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో బిసి–ఏ కేటగిరీలో ఇప్పటికే ఉన్న 57 ఉపకులాల సామాజిక న్యాయం విద్యా ఉద్యోగ అవకాశాలు రిజర్వేషన్ ప్రయోజనాలకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర డిమాండ్ చేశారు. బిసి–ఏలోని 57 ఉపకులాల హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. పరిమిత అవకాశాలతో ముందుకు సాగుతున్న ఆయా కులాల ప్రజలకు మరింత అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. ముదిరాజ్‌లను బిసి–ఎ కేటగిరీలో చేర్చే ప్రతిపాదనపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని, దీనివల్ల ఇప్పటికే బిసి–ఎలో ఉన్న 57 ఉపకులాల రిజర్వేషన్ ప్రయోజనాలపై ఎలాంటి ప్రభావం పడుతుందో సమగ్రంగా పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బిసి–ఏలోని 57 ఉపకులాల హక్కులకు భంగం కలగకూడదనేదే మా ప్రధాన డిమాండ్. ఈ అంశంపై ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను వెనక్కి తీసుకొని సంబంధిత సంఘాలతో చర్చించి, సామాజిక న్యాయానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర కోరారు.ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే స్పందించి, బిసి–ఎ లోని అన్ని ఉపకులాల హక్కులు భవిష్యత్తు అవకాశాలకు భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రామగ్రామాన అమరవీరుల సంస్కరణ సభలు నిర్వహించాలి

నవంబర్ 1 నుంచి 9 వరకు వారోత్సవాలు

మచ్చర్లలో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాపక్షం/గూడూరు : భారత విప్లవోద్యమంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరిస్తూ నవంబర్ 1నుంచి 9వ తేదీ వరకు గ్రామగ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు విస్తృతంగా నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి గూడూరు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ సూర్యం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం మచ్చర్ల గ్రామంలో అమరవీరుల సంస్కరణ సభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యం మాట్లాడుతూ భూమి భుక్తి పేద ప్రజల విముక్తికోసం సాగిన గోదవరి లోయ ప్రతిఘటన పోరాటంలో ప్రాణాలర్పించిన విప్లవ వీరుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. వారోత్సవాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గూడూరు మండల కార్యదర్శి గజ్జి లింగయ్య జిల్లా నాయకులు పుల్లన్న శ్రీశైలం కొట్టెం అచ్చన్న కాడబోయిన నర్సయ్య సమ్మయ్య బర్రె వెంకన్న అద్దూరి వెంకన్న కొట్టెం వజ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్‌కు శ్రీకారం

పొగాకు దుష్పరిణామాలపై 60 రోజులపాటు అవగాహన కార్యక్రమాలు



ప్రజాపక్షం/భూపాలపల్లి : కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించేందుకు 60 రోజులపాటు నిర్వహించనున్న టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ బుధవారం ప్రారంభించారు. వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, పోలీసుశాఖల సమన్వయంతో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఉన్నత పాఠశాలలు, గురుకుల విద్యాసంస్థల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లిలోని మైనారిటీ గురుకుల కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ, ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ 60 రోజులపాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలలు, గురుకులాల్లో విద్యార్థులకు పొగాకు వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగరాణి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ మురళీధర్‌రెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని వరంగల్ తూర్పు మాజీ ఎంఎల్ఏ నన్నపునేని నరేందర్ పిలుపునిచ్చారు. రాజశేర గార్డెన్స్‌లో నిర్వహించిన వరంగల్.. ఖమ్మం.. నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ఇన్‌చార్జి మర్రి యాదవరెడ్డి పాల్గొన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదులో వరంగల్ తూర్పు ముందంజలో ఉండడం అభినందనీయమని మర్రి యాదవరెడ్డి అన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదయ్యేలా కృషి చేయాలని, నమోదైన వివరాలను క్షేత్రస్తాయిలో ధృవీకరించుకోవాలని సూచించారు. నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ వరంగల్, ఖిలా వరంగల్ మండలాల పరిధిలో 13,650 మంది పట్టభద్రులు దరఖాస్తు చేసుకోగా, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పార్టీ శ్రేణుల కృషితో 5600 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 18500 మంది పట్టభద్రుల ఓటరు నమోదును లక్ష్యంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి డివిజన్‌లో సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ బాధ్యులు, పార్టీ నాయకులు, మహిళా, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాలు, చట్టాలపై విద్యార్థులకు అవగాహన

కార్యదర్శి వెంకట హైమ పూజిత

ప్రజాపక్షం/కమలాపూర్ : నేరాలు, చట్టాలపై భావి భారత పౌరులు అవగాహన కలిగి ఉంటేనే భవిష్యత్తులో నేరాల సంఖ్య తగ్గుతుందనే ఉద్దేశ్యంతో పాఠశాలల్లో, గురుకులాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తుననట్లు సీనియర్ సివిల్ జడ్జీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకట హైమ పూజిత అన్నారు. బుధవారం కమలాపూర్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు, బాలుర పాఠశాలల్లో యాంటిక్ హ్యూమన్ ట్రాఫిక్, డిఎల్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

సదస్సులో యాంటి హ్యూమాస్ ట్రాఫికింగ్ కమీషనరేట్ ఏఎస్ఐ భాగ్యలక్ష్మి, ఎంజెపి బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఈనెల 31న సమూహ యువ సాహిత్యోత్సవం

ప్రజాపక్షం/హనుమకొండ : ఈనెల అక్టోబర్ 31న శనివారం కోఠి మహిళా విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో జరగనున్న సమూహ యువ సాహిత్యోత్సవ కరపత్రం, పోస్టర్ బుధవారం హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించడం జరిగింది. గోదల్ని ఛేదించే పదాలు అనే కేంద్ర ఇతివృత్తంతో జరిగే ఈ ఉత్సవంలో ఐదు చర్చా సమావేశాలు, యువ కవిసమ్మేళనం, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడతాయి. ఇందులో జి.ఎస్.రామ్మోహన్ (బిబిసి, ఢిల్లీ), సూర్యా ధనుంజయ్, రవీశా, తులసి చందు, వేణు ఊడుగుల, భంగ్యా భూక్యా, అజయ్ మంకె నపల్లి తదితరులతో పాటు 40 మంది యువ కవులు, అనేక మంది గాయకులు, కళాకారులు పాల్గొంటారు. ఈ యువ సాహిత్యోత్సవానికి మిత్రులు, అభిమానులు, కవులు, రచయితలు పెద్ద సంఖ్యలో హాజరై సమూహ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమూహ కార్యవర్గ సభ్యులు కాత్యాయని విద్మహే, మెట్టు రవీందర్, బిల్ల మహేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కవులు, ప్రజాస్వామికవాదులు గంట రాంరెడ్డి, నిధి, డాక్టర్ బండారు సుజాత, జోగుఅంజయ్య, సంజీవరెడ్డి, ఆకునూరి విద్యాదేవి, సింగరాజు రమాదేవి, పల్లేరు వీరస్వామి, ఇ.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో నిత్యావసర సరుకులు స్వాగతనీయం

ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు కంది పప్పు, గోధుమ పిండి, పంచదార, పామాయిల్, చింతపండు, కారంపొడి వంటి నిత్యావసర సరుకులను సబ్సిడీ ధరలకు పంపిణీ చేసే అంశంపై ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వెలువడుతున్న వార్తలు స్వాగతనీయమని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు.ఎల్‌ని నోభయాలు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇలాంటి నిర్ణయం ఎంతో ఊరటనిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను కార్యరూపంలోకి తీసుకొస్తే సామాన్యుల కుటుంబ బడ్జెట్‌పై భారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అయితే, రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ జరిగే సమయంలో అర్హులైన లబ్ధిదారులకే ప్రయోజనం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, సరుకుల కొరత, అక్రమాలు లేకుండా పారదర్శకంగా పంపిణీ జరిగేలా పర్యవేక్షించాలని నిమ్మల శ్రీనివాస్ కోరారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ దిశగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎల్ నినో గురించి ప్రజలు ఆందోళన చెందకుండా నీటిని ఇతర వనరులను పొదుపుగా వాడుకోవాలని శ్రీనివాస్ సూచించారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఇన్‌ఛార్జిగా వేల్పుల సారంగపాణి యాదవ్

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : హైదరాబాద్‌లోని రాజా బహదూర్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల పెంపకందారుల వృత్తిదారుల సంఘం రాష్ట్ర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల బాధ్యులను ప్రకటించారు. ఇందులో భాగంగా వరంగల్, హనుమకొండ రెండు జిల్లాల ఇన్‌చార్జిగా వేల్పుల సారంగపాణి యాదవ్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా వేల్పుల సారంగపాణి యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో వరంగల్, హనుమకొండ రెండు జిల్లాల ఇన్‌చార్జిగా నియమించినందుకు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టి.వెంకట్రాములు, రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము అశోక్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. భిక్షపతికి ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు.రాష్ట్ర నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో సంఘాన్ని మరింత విస్తరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

తలసేమియా చిన్నారులకు అండగా మనోహరాబాద్ పోలీసులు

రక్తదాన శిబిరంలో 113 మంది రక్తదానం



ప్రజాపక్షం/మనోహరాబాద్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అండగా నిలిచేందుకు మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. బుధవారం మనోహరాబాద్ లోని శుభం ఫంక్షన్ హాల్‌లో ఎస్ఐ సుభాష్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో మొత్తం 113 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవ త్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్, డీఎస్పీ నరేందర్,సీఐపీ వెంకటరాజ గౌడ్ లు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. తలసేమియా చిన్నారులకు నిరంతరం రక్తం అవసరమయ్యే నేప థ్యంలో రక్తదానం ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో పోలీసు అధికారులు, సర్కిల్ ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో పాటు జర్నలిస్టులు అలాగే మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్ర తినిధులు, యువకులు, స్వచ్ఛంద సేవకులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రక్తదానం చేయడం ద్వారా తలసేమియా చిన్నారుల ప్రాణా లను కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహ కారం అందించాలని ఈ కార్యక్రమం ద్వారా సందే శాన్ని ఇచ్చారు. రక్తదానం అనేది కేవలం ఒక సేవా కార్యక్రమం మాత్రమే కాదని, ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేయడంతో పాటు వారి కుటుంబాల్లో ఆశలు నింపే గొప్ప మానవతా కార్యక్రమమని అధికా రులు పేర్కొన్నారు. రక్తదానంపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొం దించి, అవసరమైన సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచిం చారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన ఉన్నతాధికారులు, సర్కిల్ ఎస్ఐలు, పోలీసు సిబ్బంది,మండల సర్పంచులు, ప్రజాప్రతిని ధులు, యువకులు, రక్తదాతలు, స్వచ్ఛంద సేవకులు, ఇతర సహకారులందరికీ మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ తరఫున ఎస్ఐ సుభాష్ గౌడ్ కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కులు చిట్కుల పాల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పం చులు, ప్రజా ప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ



ప్రజాపక్షం/పాపన్నపేట : పాపన్నపేట మండల పరిధిలోని లక్ష్మీ నగర్ (బి) ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన దాతలు బానోత్ గోవిందు నాయక్ , పానుబోతు శ్రీను నాయక్ లు విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు అందజేశారు. వీటిని మండల విద్యాధి కారి ప్రతాప్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు భూజాత చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు బంటు శిరీష, ఉపాధ్యాయులు పల్లె స్రవంతి, సర్పంచ్ పాల్వ బుజ్జి, ఉప సర్పంచ్ కేతవత్ మురళి, గ్రామ కార్యదర్శి శ్రీ మల్లేశం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్య క్షేత్రంలో... వైభవంగా కృత్తిక నక్షత్ర వేడుకలు



ప్రజాపక్షం/గజ్వేల్ : ప్రసిద్ధ వర్గల్ శ్రీ సుబ్రహ్మణ్య క్షేత్రంలో బుధవారం కృత్తికా నక్షత్ర వేడుకలు వైభవంగా జరి గాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండి తులు శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి విశేష పంచామృతాభి షేకం, లక్ష పుష్పార్చన, ప్రత్యేక పూజలు, అలంకరణ తదితర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రానికి విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదా లతో పాటు మహాప్రసాదం అందజేశారు.

ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు కావాలి: ఏర్వుల మహేష్



ప్రజాపక్షం/కొమురవెల్లి: వరంగల్, ఖమ్మం, నల్గొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్ర మంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఫారం18 ద్వారా తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్వీ నాయకుడు ఏర్వుల మహేష్ పిలుపుని చ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, పట్టభద్రుల సమస్య లను శాసనమండలిలో బలంగా వినిపించాలంటే ప్రతి అర్హుడు ఓట రుగా నమోదు కావాలని అన్నారు. అర్హులైన ఉపాధ్యాయులు, బోధనే తర సిబ్బంది, న్యాయవాదులు, వైద్యులు, ఇంజినీరింగ్ పట్టభద్రులు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు బూరుగు భరత్ గౌడ్, మకిలి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిఆర్ఎస్ నాయకుడు లక్ష్మణ్ సింగ్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/మనోహరాబాద్ : మనోహరాబాద్ మండల బిఆర్ఎస్ నాయకుడు లక్ష్మణ్ సింగ్ జన్మదిన వేడుకలు బుధవారం ఉత్సా హంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామా లకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అభిమా నులు, స్నేహితులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి అభిమా నాన్ని చాటుకున్నారు. జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జీవితంలో మరిన్ని విజయాలు సాధిస్తూ, ఉన్నత శిఖరాలను అధిరో హించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనతో తమ అనుబంధాన్ని పంచుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆయా గ్రామాల సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్ర తినిధులు, అభిమానులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలైకి అయ్యప్ప స్వాముల పాదయాత్ర



ప్రజాపక్షం/మెదక్ : పట్టణానికి చెందిన అయ్యప్ప భక్తులు శబరిమలైకి పాదయాత్రగా బయల్దేరి వెళ్ళారు. పట్టణానికి చెందిన ఉప్పల శ్రీనివాస్, సంగ మేశ్వర్, చందు, వర్షిత్, రమేష్, సాయి కృష్ణ, సురేష్, శివ, రాందీప్ అయ్యప్ప మాల ధరించగా, బుధవారం అయ్యప్ప ఆలయంలో ఇరుముడి కట్టు కొని పాదయాత్రగా వెళ్ళారు. ఆలయం నుంచి మాయా గార్డెన్స్ వరకు కొనసాగిన స్వాముల పాద యాత్రకు ఆయా చోట్ల పలువురు వ్యాపారులు ఘన స్వాగతం పలికారు. అయ్యప్ప స్వాములు శబరిమలై వరకు 1,600 కి.మీల మేరా పాదయాత్ర చేయను న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, ఆలయ సేవకులు, గురు స్వామి వైద్య రాజు, ఆలయ కమిటీ బాధ్యులు గంగ లక్ష్మీ పతి, వీర్ కుమార్, చక్రపాణి, పార్థినాత్, కొండ శ్రీను, రాజన్, రాజు, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి ఆర్డబ్ల్యూఎస్ ఏఇ ఖదీర్

ప్రజా పక్షం/రేగోడు: మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో నీటిని పొదుపుగా వాడుకోవాలని కుళా యిలకు క్యాంపులు ఏర్పాటు చేసుకోవాలని ఆర్డ బ్ల్యూఎస్ ఏఈ ఖదీర్ అన్నారు మంగళవారం మక్త వెంకటాపురం గ్రామం తో పాటు ఆయా గ్రామాల్లో తాగునీటి సరఫరాను పరిశీలించారు. మిషన్ భగీ రథ తాగునీరు కొద్దిరోజులే రావచ్చని ప్రత్యా మ్నాయ ఏర్పాట్లకు గ్రామాల్లో పరిశీలిస్తున్నామని తెలిపారు. అవసరమైతే వ్యవసాయ బోర్ల నుండి తాగునీరుఅందించేందుకు ప్రతిపాదనలు తయారు చేస్తున్నామన్నారు. ఎల్ నేను ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటాయని ప్రజలు నీటిని పొదు పుగా వాడుకోవాలని అన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



ప్రజాపక్షం/నిజాంపేట : నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసు కున్న ఘటన వెలుగులోకి వచ్చింది. నార్లాపూర్ గ్రామా నికి చెందిన కాసవైన నర్సింలు (55) చిట్టి డబ్బులు చెల్లించలేక తీవ్ర మనస్థాపం చెంది ఆత్మహత్య చేసు కున్నాట్లు పోలీసులు వెల్లడించారు. మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

భూ భారతి భూముల రీ సర్వే వేగవంతం

జిల్లా కలెక్టర్ హైమావతి



ప్రజాపక్షం/కొమురవెల్లి : బుధవారం కొమురవెల్లి మండలం తపాస్ పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి భూముల రీసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశానికి స్వాతం త్రపు పూర్వం చేసిన భూముల సర్వే మళ్ళీ ఇప్పుడు భూముల సర్వే చేయడం జరుగుతుందని, పెరిగిన జనాభా ఆధారంగా భూ సమస్యలు ఎక్కువ మొత్తంలో పెరిగాయని దీనికి శాశ్వత పరిష్కారం అందించడం కోసం ప్రభుత్వం భూభారతి రీసర్వే చేస్తున్నట్లు తెలి పారు. గ్రామ విస్తీర్ణం ఎంత, ఇప్పటి వరకు ఎంత సర్వే జరిగిందనే విషయాలను అధికారులతో ఆరా తీశారు. రీసర్వే లో వేగం పెంచాలని ఉదయం మొదలు పెట్టి రోజు 40 ఎకరాల పైన సర్వే చేసేలా పని చెయ్యా లని అధికారులను ఆదేశించారు. భూ రీసర్వే ప్రక్రి యను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, ఎలాంటి పొర పాట్లకు తావులేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రీసర్వే సమయంలో భూమి విస్తీర్ణం, సర్వే నంబర్లు, హద్దులు, పట్టా వివరాలు తదితర అంశా లను సంబంధిత రికార్డులతో సరిపోల్చి నమోదు చేయా లని తెలిపారు. సర్వే లో ప్రతిదీ రెవెన్యూ రికార్డు లో పొందుపరచాలని, సర్వే చేసిన భూ వివరాలను సంబం ధిత భూమి యజమానులకు తెలియజేయాలని తహసీ ల్దార్ ను ఆదేశించారు. భూ భారతి రీసర్వే కి రైతులు సహకరించాలని, దీని ద్వారా హద్దులు, సర్వే నెంబర్ బై నంబర్ ల సమస్య తలెత్తకుండా పగడ్బందిగా నిర్దేశించు కోవడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట తహ సిల్దార్, స్థానిక సర్పంచ్ , ప్రజా ప్రతినిధులు, సర్వే అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేసిన: నాగభూషణం



ప్రజాపక్షం/మనోహరాబాద్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అండగా నిలిచేందుకు మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మనోహరాబా ద్‌లోని శుభం ఫంక్షన్ హాల్‌లో ఎస్ఐ సుభాష్ గౌడ్ సమక్షంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో రంగాయపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కర్రె నాగభూషణం ముదిరాజ్ పాల్గొని రక్త దానం చేశారు. తలసేమియా చిన్నారులకు రక్తం ఎంతో అవసరమని గుర్తించి, వారి ప్రాణాలను కాపా డేందుకు రక్తదానం చేయడం సామా జిక బాధ్యతగా భావించి ఈ కార్యక్ర మంలో పాల్గొన్నట్లు ఆయన తెలి పారు.రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేసినవారమవుతామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగా హన పెంపొందించుకుని,అవసరమైన వారికి సహాయం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు. తలసేమియా చిన్నారుల సంక్షేమానికి ఇటు వంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతా యని తెలిపారు.

సాఫ్ట్‌బాల్ జాతీయస్థాయి పోటీలకు ధూళిమిట్ట విద్యార్థులు



ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట : విద్య, క్రీడా రంగాల్లో ప్రతిభను చాటుతూ, ధూళిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. క్రీడల్లో మూడోసారి జాతీయస్థాయికి.. ధూళిమిట్ట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సాధిస్తున్న వరుస విజయాలు ధూళిమిట్ట పాఠశాల ప్రతిభకు అద్దం పడుతు న్నాయి. ఇటీవల ఈ నెల 16 మరియు 17వ తేదిల్లో హన్మకొండలో నిర్వహించిన అండర్ 13 మినీ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో 8వ తరగతి చదువుతున్న రఘు, 7వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి టోర్నమెం ట్‌లో రన్నరప్‌గా నిలిచారని, ధూళిమిట్ట మండల విద్యా శాఖ అధికారి మరియు ధూళిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్ రెడ్డి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెగ్గలం సతీష్‌కుమార్‌లు తెలిపారు. ఈ నెల 29 నుండి 31 వరకు మహారాష్ట్ర లోని షిరిడీ వేదికగా జరుగునున్న పోటీలలో వీరు పాల్గోననున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ వెగ్గలం సతీష్‌కుమార్ తెలిపారు. చదువుతో పాటుగా ఆటల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి లలో ప్రతిభను కనబరుస్తున్నా పాఠ శాల విద్యార్థులను, ప్రొత్సహించి ఉత్తమమైన శిక్షనలతో ముందుకు తీసుకపోతున్న ఫిజికల్ డైరెక్టర్ వెగ్గలం సతీష్‌కుమా ర్‌ను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణా కర్‌రెడ్డిలను ధూళిమిట్ట గ్రామ సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి, మండలంలోని ఆయా గ్రామాల క్రీడాకారులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినంద నలు తెలిపారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ వెగ్గలం సతీష్‌కుమార్ మాట్లాడుతూ, క్రీడాకారులకు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు,దాతలు మరింత ప్రోత్సాహం అందించాలని ఆకాంక్షించారు.

రక్తదానం చేస్తే ప్రాణదానంతో సమానం

- పోలీస్ అమరవీరుల త్యాగాల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం
- 108 మంది స్వచ్ఛంద రక్తదానం
- రక్తదానం చేసిన ఎస్పి డి.వి. శ్రీనివాసరావు



ప్రజాపక్షం / మెదక్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ సౌజన్యంతో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ప్రభుత్వ ఆసుపత్రి సహకారంతో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ శిబిరంలో ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బంది కలిపి మొత్తం 108 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారిని ఆదుకునేందుకు రక్తదాతలు ముందుకు రావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంపొందించుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు. ఒకరు చేసే రక్తదానం అవసరంలో ఉన్నవారికి ప్రాణదానం చేయగలదని పేర్కొన్నారు. రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, రంగనాథ్, సీఐలు మహేష్, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఆర్ఐలు రామకృష్ణ, శైలేందర్, ఎస్ఐలు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా వైర్మన్ తిరుమలేష్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన దాతలను ఎస్పీ అభినందించారు.

రక్తదానం పలువురికి ప్రాణదానం

ప్రజా పక్షం/రేగోడు: రక్తదానం పదిమందికి ప్రాణదానమని రేగోడు ఎస్సై పోచయ్య అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బుధవారం మెదక్ పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి రేగోడు మండలం నుంచి పదిమంది యువకులు రక్తదానం చేశారని ఎస్ఐ తెలిపారు. టి లింగంపల్లి గ్రామానికి చెందిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంతోష్ రావు ఇప్పటికి 45 సార్లు రక్తదానం చేశారని గుర్తించి పోలీస్ అధికారులు అభినందించారు. రక్తదానం శిబిరంలో పాల్గొన్న రేగోడు యువకులను ఎస్ఐ పోచయ్య అభినందించారు

రామాలయం వద్ద సీసీ రోడ్డుకు శంఖుస్థాపన

ప్రజాపక్షం/రామాయంపేట రామాయంపేట పట్టణంలోని రామాలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ పాలకవర్గం శంఖుస్థాపన చేశారు. బుధవారం పాలకవర్గం సభ్యులు ఆలయం వద్ద చేపట్టనున్న సీసీ రోడ్డు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా 7వ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుల సహకారంతో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్‌గౌడ్, కాంగ్రేస్ పార్టీ నాయకులు పోచమ్మల గణేష్, స్వామితో పాటు మదునాల స్వామిగౌడ్, ప్రభాకర్, నవీన్, మహేష్, శ్రీరాం శ్రీనివాస్, గోపిలు పాల్గొన్నారు.

గ్రామానికి శవపేటికను బహుకరణ



ప్రజాపక్షం/నిజాంపేట: మండలంలోని రాంపూర్ గ్రామ శాలివాహన (కుమ్మరి) సంఘం వారు మానవత దృక్పథంతో ముందడుగు వేశారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు ఏర్పాటులో ఇబ్బంది కాకుండా శవపేటికను గ్రామం డెవలప్మెంట్ కమిటీకి అందజేయడం జరిగింది. గ్రామస్తులందరూ శాలివాహన సంఘానికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ప్రవీణ్ తో పాటు దుబ్బరాజు గౌడ్, అంజా గౌడ్, మహమ్మద్ గౌస్, భాస్కర్, లక్ష్మణ్, కర్ణాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించండి



ప్రజాపక్షం/పాపన్నపేట: గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావును హైద్రాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. పాపన్నపేట మండల పరిధిలోని సిసి రోడ్డు, సైడ్ డ్రైన్స్, స్ట్రీట్ లైట్స్, అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు సత్యనారాయణ స్పష్టం చేశారు. ఎంపీనీ కలిసిన వారిలో నార్సింగి గ్రామ సర్పంచ్ దారబోయిన మల్లేశం, నార్సింగి ఉపసర్పంచ్ శ్రీరాం నరేష్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి, కొడపాక బుల్లెట్, దుర్గా ప్రసాద్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు వెంకట్, తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో చదవాలి



ప్రజాపక్షం/మెదక్: హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూచన్‌పల్లిలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాచారం మధు మోహన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ మానసిక, వ్యక్తిత్వ వికాస నిపుణుడు బెజగం కిషోర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని, ప్రణాళికాబద్ధంగా, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. మనోధైర్యంతో ముందుకు సాగాలని, కుంగుబాటుకు గురికాకుండా ప్రతి ఒక్కరిలోని ప్రత్యేక నైపుణ్యాన్ని గుర్తించి అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు నాచారం మధు మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు సమస్యలను సవాళ్లుగా స్వీకరించి, పట్టుదలతో లక్ష్యాలను సాధించాలని, సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్, పంతంగి శ్రీనివాస్, ఎల్. మల్లారెడ్డి, రాజేందర్ రెడ్డి, సందీప్ కృష్ణ, ఎల్లం, వినోద్, శశికుమార్, సంతోషి కుమారి, గంగమణి, రాజు, శశికుమార్ రెడ్డి, కొండల్ రెడ్డి, చక్రపాణి, కృష్ణవేణి, త్యార్లా శ్రీనివాస్, విమల, రుక్మిణి, శృతి, గంగాధర్, ఎంఆర్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌ని కరువు నియోజకర్గంగా ప్రకటించాలి

జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు డిమాండ్



ప్రజాపక్షం / హుస్నాబాద్: మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గంను కరువు నియోజకవర్గంగా ప్రకటించాలని ఎల్ ని వో ప్రభావంతో పంటలు ఎండిపోయి పెట్టుబడి పెట్టి ఆర్థికంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిద్దిపేట జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యాక్షుడు తోట సమ్మయ్య ప్రభుత్వాన్ని బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎల్ ని వో ప్రభావంతో హుస్నాబాద్ నియోజకవర్గంలో సగం మంది రైతులు ఆడప దడప కురిసిన వర్షాల వల్ల వేసిన పంటలకు సమయానికి ఎరువులు లేక కొంత నష్టపోయి నీళ్ల లేక సరైన పంటలు వేయలేక పొయారని వేసిన కొంత మంది రైతుల వరి, మక్క పంటలు నీళ్ల లేక ఎండి పరిస్థితి ఆధికారులకు కనిపంచడం లేదాని ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లాలో ప్రకటించిన కరువు మండలాల్లో తీవ్రమైన నీటి కొరత ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గంను ఎందుకు ప్రకటించలేదని జిల్లా ఆధికారులను డిమాండ్ చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడు నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడు రైతుల పట్ల ఎందుకు వివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో వర్షపాతం ,సాగువిస్తిర్ణం భూ గర్భజలాల స్థాయిని పరిగమణంలోకి తీసుకుని హుస్నాబాద్ నియోజకవర్గంను కరువు మండలంగా ప్రకటించి ఆర్థికంగా నష్టపోయిన రైతులకు పరిహరం ప్రకటించి ఆదుకొవాలని కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యాక్షుడు తోట సమ్మయ్య కొరారు.

జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 125 రోజుల పని కల్పించాలి



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : ఎల్ నినో ప్రభావంతో ఎదురయ్యే కరువు పరిస్థితుల ప్రభావం ప్రజలపై పడకుండా, వీబీజీ రామ్‌జీ ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వీడియో కన్ఫరెన్స్‌లో కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మద్దూరు మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యలయంలో ఎంపిడివో సీఎచ్ శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీఓ, ఏఓ, ఏపీఓ, ఇరిగేషన్ ఏఈ, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క గ్రామాల్లోని అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా జలసిరి పనులకు ప్రాధ్యాన్యం ఇవ్వాలని, జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 125 రోజులపని కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపినట్లు ఎంపిడివో సీఎచ్ శ్రీనివాస్ తెలిపారు. అలాగే గ్రామ పంచాయితీ, మహిళా సంఘాల భవనాల నిర్మానాలను వేగవంతం చేయాలని మంత్రి సూచించినట్లు అధికారులు తెలిపారు.

జగదేవ్‌పూర్‌ను కరువు మండలముగా ప్రకటించాలి



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: తీవ్ర వర్షాభావంతో కరువు కోరల్లో ఉన్న జగదేవ్‌పూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పసుగట్ల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ జేశారు. బుధవారం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లతో కలిసి తహసీల్దార్ నిర్మలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మండలంలో సగటు వర్షపాతం కూడ నమోదు కాకపోవడంతో పంటలు లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. మండలంలో అధిక శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నందున ప్రభుత్వం తమ మండలాన్ని కరువు మండలం జాబితాలో చేర్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వం మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించి అర్హులైన వారందరికి కరువు సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బాలయ్య, ఎల్లేష్, విద్యాధర్, ఓంప్రకాశ్, పద్మారావు, పరమేశ్వర్,మహేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి...



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని ఐకెపి సిసి ఆనంద్ సూచించారు. సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామంలో టిసెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెట్టి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్న వడ్లకు అదనంగా 500 రూపాయల బోనస్‌ను పొందాలని సూచించారు. రైతులకు ధాన్యం విక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిష్టయ్య, మాజీ సర్పంచ్ కొమ్ము రాజు,పంచాయతీ సెక్రెటరీ కుమార్, జిపిఓ కర్ణాకర్, సిఎలు విజయ, రజిత, జ్యోతి,రాణి తదితరులు పాల్గొన్నారు.

'సురక్షిత బచ్చన్ అభియాన్'లో భాగంగా బాలల భద్రతపై న్యాయ అవగాహన కార్యక్రమాలు

ప్రజాపక్షం/సంగారెడ్డి : సురక్షిత బచ్చన్ అభియాన్ కార్యక్రమాలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంగారెడ్డి కార్యదర్శి బి.సౌజన్య బుధవారం ముత్తంగి ఇంద్రేశంలోని మహాత్మ జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు బాలల హక్కులు ,భద్రత , రక్షణ, బాలలపై జరిగే నేరాల నివారణపై అవగాహన కల్పించారు. ప్రతి బాలుడు బాలిక సురక్షితమైన వాతావరణంలో విద్యను అభ్యసిస్తూ గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి హక్కు కలిగి ఉన్నారని బి. సౌజన్య తెలిపారు. ఈ సందర్భంగా గుడ్ టచ్.. బ్యాడ్‌టచ్ బాలలపై లైంగిక వేదింపుల నివారణ, వ్యక్తిగత భద్రత ఆన్‌లైన్ భద్రత బాలల హక్కులను సంబందించిన చట్టాల గురించి వివరించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినప్పుడు ఆసురక్షిత పరిస్థితులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంబందిత అదికారులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడ్వకేట్ మాణిక్ యాదవ్ , పటాన్‌చెరు సబ్ ఇన్స్పెక్టర్ సునీతా పాఠశాల ప్రిన్సిపాల్ బాలల రక్షణ, భద్రత సంక్షేమానికి సంబందించిన అంశాలపై అవగాహన కల్పించడంలో పాల్గొన్నారు. విద్యార్థులు తమ హక్కులను తెలుసుకొని ఏదైనా సమస్య ఎదురైనప్పుడు సరైన సహాయం పొందేందుకు ముందుకు రావాలని సూచించారు. బాలలకు సురక్షితమై విద్యా వాతావరణాన్ని కల్పించడం వారి హక్కులను పరిరక్షించడం ,ప్రతి బాలుడికి భద్రతతో కూడిన బాల్యాన్ని అందించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

ప్రజాసమస్యలపై ప్రజాక్షేత్రంలో ఉద్యమిస్తాం

ప్రజాపక్షం/ సిద్దిపేట : తెలంగాణ రక్షణ సేన (టిఆర్ ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత త్వరలో సిద్దిపేటలో పర్యటించనున్నారని.. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి టిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయ భవన నిర్మాణానికి నవంబర్ 13న ఆమె భూమి పూజ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు లోక రవిచంద్ర వెల్లడించారు. బుధవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లారం మల్లారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన ప్రజల్లోకి వెళ్తుందని లోక రవిచంద్ర తెలిపారు. సిద్దిపేట జిల్లాలో పార్టీ విస్తరణకు, ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన కల్వకుంట్ల కవితకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజాక్షేత్రంలో నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులు, నిర్వాసితులు, వలసలు పెరిగిపోయాయన్నారు. పట్టుమని వందమందికి ఉపాధి కల్పించే చర్యలు తీసుకోలేదన్నారు. ప్రాజెక్టుల కోసం బలవంతంగా భూములు లాక్కున్నా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికాలేదని, నిర్వాసితులకు పరిహారం పూర్తిగా అందలేదని చెప్పారు. చదువుకున్న వాళ్లు అమెరికాకు, చదువుకోనోళ్లు దుబాయ్ కి, ఏమీ లేనివాళ్లు సిద్దిపేట లో ఆటోలు నడుపుకునే పరిస్థితి ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారం కోసం పార్టీ తరఫున పోరాడుతామని తెలిపారు.



ఇంద్రవెల్లి సభకు భారీగా తరలిరావాలి

ఈ నెల 30న ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాంచజన్య సభకు సిద్దిపేట జిల్లా నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని లోక రవిచంద్ర పిలుపునిచ్చారు.

జిల్లా అధ్యక్షుడు లోక రవిచంద్రకు ఘన సన్మానం

టిఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎంపికైన లోక రవిచంద్రను ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు శివరాత్రి శ్రీనివాస్, రాజు, అనిల్, ఖాదర్, గౌస్, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ రికార్డు సాధించిన రామస్వామి

ప్రజాపక్షం/ సిద్దిపేట : గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో సిద్దిపేటకు చెందిన సందిరి రామస్వామి పేరు చోటు దక్కటం పట్ల మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం సిద్దిపేటలో రామస్వామి హరీష్‌రావును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు రామస్వామిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఇటీవల చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో ఒకేసారి అత్యధిక మంది కరాటే చాప్స్ ప్రదర్శించినందుకు రామస్వామి సందిరి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు పొందారు. వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 810 మంది పాల్గొనగా సిద్దిపేట నుంచి రామస్వామి ఉండటం విశేషం. ఈ ఘనతతో సిద్దిపేట ఖ్యాతి అంతర్జాతీయ స్థాయికి చేరడం పట్ల హరీష్‌రావు సంతోషం వ్యక్తం చేశారు. రామస్వామికి మంచి భవిష్యత్తు ఉందని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించాలని హరీష్‌రావు ఆకాంక్షించారు. సిద్దిపేటకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం సిద్దిపేటకు గర్వకారణమని పేర్కొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సహకరించాలి

ప్రజాపక్షం/ సిద్దిపేట : వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదుకు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓట్ల నమోదు ప్రక్రియ నడుస్తుందని, ఓటర్ నమోదు నవంబర్ 6వ తేదీ చివరి తేదీ అని అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో జిల్లాలోని చేర్యాల, ధూల్మిట్ట, మద్దూరు, కొమరవెల్లి మండలాలు వస్తాయని తెలిపారు. ఈ మండలాల నుండి ఇప్పటికే ఫారం 18 లో 4749 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. వాటి పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఓటర్ల జాబితా ముసాయిదా 25 నవంబర్ 2026 న ప్రచురణ చేయడం జరుగుతుందని, 25 నవంబర్ నుండి 10 డిసెంబర్ 2026 వరకు అభ్యంతరాలు , క్లెయిమ్ ల దాఖలకు



గడువు ఉంటదని, 25 డిసెంబర్ ను క్లెయిమ్ ల పరిష్కారం , 30 డిసెంబర్ 2026న తుది ఓటర్ జాబితా ప్రచురణ చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే జిల్లాలోని 4 నాలుగు మండలాల్లో అర్హత ఉన్న పట్టభద్రులు అందరూ ఓటర్ నమోదు చేసుకోవాలని, అదేవిధంగా ఓటర్ నమోదు చేసుకునేలా చేసుకునేలా రాజకీయ పార్టీలు చొరవ చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజుమ్మ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చంద్రశేఖర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆంజనేయులు (ఐఎన్ సి) మోహన్ లాల్ (బిఆర్ఎస్), మునీర్ (ఎం ఐఎం), ఐటీ సపోర్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

చౌదర్‌పల్లి లో కూలీల వద్దనే గ్రామసభ



ప్రజా పక్షం/రేగోడు: మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో నిర్వహించాల్సిన గ్రామసభ విబిజి రాంజీ ఉపాధి పనులు చేస్తున్న గురిమెల కుంటలో పనులు చేస్తున్న కూలీల వద్ద గ్రామసభ నిర్వహించారు. ఎల్ నేనో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయని తాగు సాగు నీరు పొదుపుగా వాడుకోవాలని ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని విద్యుత్ ఆదా చేసుకోవాలని ఎమ్‌పిడిఒ శ్రీనివాస్ సూచించారు బోర్ల కింద పంటలు వేసేందుకు కరెంటు ఎన్ని గంటలు ఇస్తారని రైతులు ప్రశ్నించారు. ఇచ్చే కరెంటును బట్టి పంటలు సాగు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ఎవరికి వచ్చాయో చెప్పాలని ప్రజలు ప్రశ్నించారు వీటిపై మరోసారి సమావేశం ఏర్పాటు చేసుకుందామని ఎమ్‌పిడిఒ శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శరణప్ప భూలక్ష్మి గ్రామ సర్పంచ్ సురేందర్ కార్యదర్శి రమేష్ వి బి జి రాంజీ ఫీల్డ్ అసిస్టెంట్ జైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు

గంగ కత్వ కాలువ ఆధునీకరణకు రూ. కోట్ల 37 నిధులు

ప్రజాపక్షం/సంగారెడ్డిః గంగకత్వ ప్రాజెక్టు కాలువ ఆధునీకరణకు రూ. 37 కోట్లు మంజూరయిన నేపథ్యంలో జగ్గారెడ్డి గంగ కత్వ ప్రాజెక్ట్ ను పరిశీలించారు. సదాశివపేట మండలం సూరారం గ్రామంలోని గంగకత్వ ప్రాజెక్టును పరిశీలించిన ఆయన సాగునీటి అధికారులు ఆయకట్టు గ్రామాల రైతులు స్థానిక నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ గంగకత్వ కాలు పరిధిలోని 11 గ్రామాల్లో 3,300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. సదాశివపేట మండలంలోని సుమారు 16 కిలోమీటర్ల మేర విస్తరించిన కాలువకు 28 చెరువులు అనుసంధానమై ఉన్నాయని చెప్పారు. ఆధునీకరణ నిధుల కోసం రెండేళ్ల క్రితం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరానని అధికారులతో పలుమార్లు సమీక్షలు నిర్వహించానని తెలిపారు. రూ. 37 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా లేకపోయినా రైతుల ప్రయోజనాల కోసం నిధులు తీసుకువచ్చానన్నారు. ఏడో నిజాం కాలంలో నిర్మించిన కాలువను తిరిగి ఆధునీకరించే అవకాశం రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

లీకేజీల నివారణకు చర్యలు ః కాలువ లైసింగ్ దెబ్బతిన్న బాగాల మరమ్మతులు, పక్కలకు సీసీ లైనింగ్ తూముల పునరుద్ధరణ వంతెనల వెడల్పు, పెంపు తదితర పనులపై సమీక్షించారు. కాలువ పొడవునా తనిఖీలకు ఉపయోగపడే దారిని పునరుద్ధరించాలని సూచించారు. కాలువలు సరిగా లేక నీరు గ్రామంలోకి వస్తోందని పొట్పల్లి వాసులు వివరించారు. ఆత్మకూరు పరిధిలో లీకేజీలను అరికట్టి చెరువులకు నీరు మళ్లించాలని, అంకెనపల్లి కాలువ ఆకృతి సవరణ గట్ల బలోపేతం పనులు చేపట్టాలని స్థానికులు కోరారు. సమస్యలను పరిశీలించి అవసరమైన పనులకు అంచనాలు రూపొందించాలని జగ్గారెడ్డి అధికారులకు సూచించారు.

వాగు పై ఏడు చెక్‌డ్యామ్‌లకు ప్రతిపాదనలు

గంగకత్వ ఆధునీకరణకు అదనంగా వాగుపై ఏడు చోట్ల చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ప్రతి పాదనలు సిద్ధమవుతున్నాయని జగ్గారెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి ప్రాంతం నుంచి గంగకత్వ కు వచ్చే వాగును అభివృద్ధి నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాగు ప్రాజెక్టులో పూడిక తొలగింపునకు ప్రతి పాధనలు రూపొందించాలని సూచించారు. ప్రాజెక్టులో ఆరు నుంచి ఏడు అడుగుల మేర పూడిక తొలగించే అవకాశం ఉందని అధికారులు తెలపగా సాంకేతికంగా ఎంత వరకు సాధ్యమో పరిశీలించాలని కోరారు. కొల్కూర,నిజాంపూర్ మధ్య మంజీరా ట్యాంక్ వాటర్‌తో పంటలు మునుగుతున్నాయని రైతులు తెలిపారు.

2028 నాటికి పూర్తికి ప్రణాళిక ః దీపావళి తర్వాత శంకుస్థాపన జరిగేలా చూస్తామని జగ్గారెడ్డి తెలిపారు. డిసెంబర్ లోపు టెండర్ల ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అదికారులకు సూచించినట్లు చెప్పారు. 2028 నాటికి పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని పనులు పూర్తయ్యాక ముఖ్య మంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. డిసెంబర్‌లో మరోసారి ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని సమీక్షిస్తారని తెలిపారు.నిధులు, పనుల మంజూరు కోసం కృషి చేయడమే తన బాద్యతని శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలను అధికారులు ప్రోటోకాల్ ప్రకారం నిర్వహిస్తారని పేర్కొన్నారు .

దామరచెర్వులో భూసర్వే గ్రామసభ

ప్రజాపక్షం/రామాయంపేట: రామాయంపేట మండల పరిధిలోని దామరచెర్వు గ్రామంలో భూసర్వే గ్రామసభ బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరైన ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం భూసర్వే చేస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ భూములు, గ్రామకంఠం భూములతో పాటు రైతుల భూములు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తామని రైతులు సహకరించాలని కోరారు. ల్యాండ్ సర్వే ఏడి కిషన్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న భూరీసర్వేలో బాగంగా దామరచెర్వులో రీసర్వే చేస్తామన్నారు. గతంలో చేసిన సర్వేలో అక్రమాలు జరిగాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయిందని, మళ్లీ సర్వే ఎందుకు చేస్తున్నారని గ్రామస్థులు అధికారులను ప్రశ్నించారు. అధికారుల సమాదానంతో శాంతించిన రైతులు భూసర్వేకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రజనికుమారి, ఆర్ఐ గోపి, సర్వేయర్ ప్రశాంత్, సర్పంచు టంకరి గీతాంజలి దానియల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ప్రజాపక్షం/కొండాపూర్ ః మండల పరిధిలోని కొండాపూర్ ,తేర్పోల్ ,గొల్లపల్లి గ్రామాల్లో సిడిసి చైర్మన్ రాంరెడ్డి ఆత్మకమిటీ చైర్మన్ ప్రభు ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ల మల్లారెడ్డి మాజీ ఎంపీటీసి నర్సింహా రెడ్డి, కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మకమిటీ చైర్మెన్ ప్రభు మాట్లాడుతూ రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా దాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, ఆత్మకమిటి డైరెక్టర్ రాజు కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, అనంత్‌రామ్‌గౌడ్, సోసైటీ సీఈఓలు డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

38వ సారి రక్తదానం చేసిన మంచ శ్రీరామ్

ప్రజాపక్షం/మనోహరాబాద్ : మనోహరాబాద్ మండలంలోని పరికిబండ గ్రామానికి చెందిన మంచ శ్రీరామ్ 38వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. బుధవారం మనోహరాబాద్ మండల కేంద్రంలో పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంచు శ్రీరామ్ రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, రక్తదానం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలనే సంకల్పంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేగోడు మండలాన్ని కరువు మండల్ గా ప్రకటించాలి

ప్రజా పక్షం/రేగోడు: కరువు మండలంగా ప్రకటించాలని పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ బుధవారం వేర్వేరు ప్రకటనలు డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లాలో 28 మండలాలను కరువు మండలాలుగా గుర్తించినప్పటికీ మెదక్ జిల్లాలో రెండు మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించడం అధికారుల వనితీరుకు నిదర్శనం అన్నారు పత్తి పంటలు వర్షాలు లేక దిగుబడి రాక రైతులు తీవ్ర అప్పుల్లో ఉన్నారని పత్తి పంట పెట్టుబడి కూడా రాదని తెలిపారు పంట నష్టపరిహారం కింద ప్రతి ఎకరాకు 50 వేల నష్టపరిహారం రైతులకు అందించాలని తెలిపారు మంత్రి నియోజక వర్గంలోని మెదక్ జిల్లాకు చెందిన రేగోడు అల్లాదుర్గం మండలాలను అధికారులు పట్టించుకోవడం లేదు అన్నారు. కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు